RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.

అమరావతి,జూన్21(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అసెంబ్లీకి వచ్చారు. రెండున్నరేళ్ల తర్వాత సభకు విచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కుటుంబ సభ్యులను అవమానించడంతో శపథం చేసి వెళ్లిన సంగతి తెలిసిందే.

చంద్రబాబు నాయుడు సభకు రావడంతో ఆయన సతీమణీ భువనేశ్వరి సంతోష పడ్డారు. సోషల్ మీడియాలో ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ రాశారు. ఆనాడు సభలో చంద్రబాబు శపథం చేశారని.. ఈ రోజు అదే సభలో ముఖ్యమంత్రిగా అడుగిడారని పేర్కొన్నారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎదురెదురుగా ఉన్న దృశ్యాన్ని భువనేశ్వరి ఆసక్తిగా తిలకించారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 50 శనివారం 22-06-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# నెరవేరిన చంద్రబాబు శపథం

సిఎంగానే సభలోకి అడుగుపెట్టిన బాబు

టిడిపి శ్రేణులు ప్లకార్డులతో స్వాగతం

హర్షధ్వానాల మధ్య సభలోకి వచ్చిన సిఎం







అమరావతి,జూన్21:చంద్రబాబు చేసిన ప్రతినను నిలబెట్టుకున్నారు. అయిదేళ్ల క్రితం 23 స్థానాలకే పరిమితమైన స్థాయి నుంచి.. అసెంబ్లీలో వ్యక్తిత్వ హననం, తన కుటుంబ సభ్యులకు జరిగిన అవమానం, అధికార పక్ష సభ్యుల వ్యక్తిగత ధూషణల నేపథ్యంలో ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ, తిరిగి ఈ సభకు ముఖ్యమంత్రిగానే వస్తానని సవాలు చేసిన చంద్రబాబు రెండున్నరేళ్లు తిరిగేసరికీ అన్నంత పనీ చేశారు. నిజానికి అంతకు మించే చేశారు. తనను, తన పార్టనీ తీవ్ర అవమానాలకు గురిచేసిన వైసీపీకి ప్రతిపక్షహోదా సైతం లేకుండా చేసి తలెత్తెకుని అసెంబ్లీలో అడుగుపెట్టారు. మెజార్టీ సాధించి సిఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరడంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. అది నేడు నెరవేరింది. సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీకి చంద్రబాబు వచ్చారు. తొలుత అక్కడి మెట్ల వద్ద ప్రణమిల్లి లోపలికి అడుగుపెట్టారు. అనంతరం శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత శాసనసభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు.

తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా సభ్యులు వంత పాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడం తో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారు. ఇన్నేళ్లూ పరువు కోసం బతికాను. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. మీ అందరికీ ఓ నమస్కారం' అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైకాపాపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెట్టారు.చంద్రబాబుకు అసెంబ్లీలో ఎదురైన అవమానాలు చూసిన వారెవ్వరూ మళ్లీ ఆయన పుంజుకోగలుగుతారని ఊహించి ఉండరు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబుకి మొదటి 40 ఏళ్లు ఒక ఎత్తయితే ఈ అయిదేళ్లు ఒకెత్తు. ఈ విషయం చంద్రబాబే స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ఎన్నోసార్లు చెప్పారు. గతంలో ఆయన మహా మహా నాయకులను ఢీకొట్టారు. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. గెలిచిన పార్టీ నాయకులు ఓడిన నాయకులను విమర్శించడం, ప్రతిపక్షం సైతం అధికార పక్షంపై రాజకీయ విమర్శలు చేయడం సహజం. కానీ జగన్ మార్కు కక్ష సాధింపు రాజకీయం మాత్రం ఆయన ఎదురు చూసింది కాదు. ఎన్నడూ లేనన్ని అవమానాలూ, కక్ష సాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకుల ఆర్థిక మూలాల్ని దెబ్బతీశారు. ఆత్మస్థైర్యాన్ని నీరుగార్చారు. అక్రమ కేసులు బనాయించారు. భౌతిక దాడులు, హింస యథేచ్ఛగా సాగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినా అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు.ఏకంగా చంద్రబాబు ఇంటిపైకి ఓ నేత మందీమార్బలంతో దండెత్తినా చర్యల్లేవు. చంద్రబాబుపై, తెదేపా నాయకులపై వైసీపీ నాయకులు వెకిలి మాటలతో రెచ్చిపోతోంటే నిలువరించాల్సిన జగన్ అసెంబ్లీలో వారిని నవ్వుతూ ప్రోత్సహించారు. చివరికి తన భార్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడేసరికి చంద్రబాబు తట్టుకోలేక పోయారు. తిరిగి ముఖ్యమంత్రయ్యాకే అసెంబ్లీకొస్తానంటూ శపథం చేసి బయటకు వచ్చారు. మీడియా సమావేశంలో ఎప్పుడూ హుందాగా ఉండే మనిషి కన్నీటి పర్యంతమయ్యారు. పెద్ద పెద్ద నాయకులతో పనిచేశాం. కానీ ఈ రెండున్నరేళ్లలో పడ్డ అవమానాలు ఎప్పుడూ చూడలేదు. వ్యక్తిగతంగా, పార్టీపరంగా అవమానించారు. ఏ పరువు కోసం ఇన్నేళ్లుగా బ్రతికానో.. . నా కుటుంబం, నా భార్య విషయం కూడా సభలోకి తీసుకొచ్చి దారుణంగా అవమానించారు‘ అని భావోద్వేగానికి లోనయ్యారు. తిరిగిఇన్నాళ్ల తరువాత ఆయన ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. అసెంబ్లీలో శపథం అనంతరం సైతం చంద్రబాబు పార్టీని, క్యాడర్ ని నిలబెట్టుకునేందుకు ఎంతో శ్రమించారు. రాష్ట్రమంతటా సభలు, సమావేశాలతో పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. నవయువకుడిలా రాష్ట్రంలో ఎక్కడ సమస్య జరిగినా ఎలుగెత్తి చాటారు. అమరావతిపై పోరాడారు. జంగారెడ్డి గూడెంలో నాటు సారా మరణాలపై గళమెత్తారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారు. ఈ క్రమంలోనే తాను ఏదైతే జీవితంలో చూడకూడదనుకున్నారో అది కూడా చూశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎ37 గా ఆయన్ని అరెస్టు చేయడంతో 53 రోజులు జైలు జీవితం సైతం గడిపారు. అక్కడి నుంచే పార్టీకి ఆదేశాలిస్తూ కుమారుడు లోకేష్ సాయంతో కార్యక్రమాలు రూపొందించారు. ఏపీ హైకోర్టు ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో బయటకు వచ్చారు. జనసేన, భాజపాతో కలిసి 164 స్థానాలతో చరిత్రలో లేని విజయం సొంతం చేసుకుని, జగన్ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం లేకుండా చేసి సింహంలా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు చంద్రబాబు. అయితే తాను జైలులో ఉన్న సమయంలో తనకు జనసేన అధినేత పవన్ అండగా నిలిచిన తీరుని చంద్రబాబు మరువలేదు. ఇప్పటికీ చంద్రబాబు పలు సందర్భాల్లో పవన్ తనకు, పార్టీకి నైతిక స్థైర్యం ఇచ్చిన సంగతి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన తరువాత సైతం ఆయనకు తన ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించారు.

## ఆంధ్రా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం





సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రోటెం స్పీకర్

తొలుత చంద్రబాబు, తరవాత పవన్ కళ్యాణ్ ప్రమాణం

అనంతరం మంత్రులతో ప్రమాణం చేయించిన స్పీకర్

తదుపరి ప్రమాణం చేసిన మాజీ సిఎం జగన్

ప్రమాణం అనంతరం సభను వీడివెళ్లిన వైకాపా నేత

అమరావతి,జూన్21: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాసనసభలో తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేశ్, ఎన్ఎండీ ఫరూక్ ప్రమాణం చేశారు. పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్ తదితరులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యులు ప్రమాణం చేశారు. వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్‌కు వెళ్లిపోయారు. అంతకుముందు





అసెంబ్లీ వెనుక గేటు నుంచి ప్రాంగణంలోకి జగన్ వచ్చారు. గతంలో ఆయన సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం మీదుగా సభకు వచ్చేవారు. అమరావతి రైతులు నిరసన తెలుపుతారని భావించి వేరే మార్గంలో సభకు వచ్చినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చినా ఆయన లోపలికి వెళ్లలేదు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత వెళ్లారు. తన ప్రమాణస్వీకార సమయం వచ్చినపుడే సభలో జగన్ అడుగుపెట్టారు. చంద్రబాబు ప్రమాణం చేస్తుండగా సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బాబు సభలోకి అడుగు పెట్టగానే చప్పట్లతో స్వాగతం పలికారు.

## స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నిక ..

ఆఖరి దశలో అరుదైన గౌరవమని వ్యాఖ్య




అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా నామినేషన్ దాఖలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గడువులోగా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఏకగ్రీవం ( గా ఎన్నికైనట్లు అసెంబ్లీ కార్యదర్శి ప్రకటించారు.శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా పదవి ప్రమాణ కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు చూసానని, ఇక ఆఖరి దశలో స్పీకర్ పదవి దక్కడం అరుదైన విషయమని అన్నారు. 1983లో రాజకీయంలోకి ప్రవేశించానని, ఈ 42 ఏళ్ల ప్రయాణంలో పలుమార్లు మంత్రి పదవులను అలంకరించానని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , బీజేపీ నాయకులు తన పేరును సూచిస్తూ స్పీకర్ పదవికి నామినేషన్ వేయడం అభినందనీయమని అన్నారు.నాకు గౌరవమైన పోస్టు ఇచ్చినందుకు గౌరవంగా మెలుగుతానని వెల్లడించారు. స్పీకర్ సీటులో కూర్చున తరువాత పార్టీ గుర్తుకు రావొద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేనప్పటికీ తాము అందరినీ గౌరవవిస్తామని స్పష్టం చేశారు. సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పిస్తానని, అవసరమైనే వారికి శిక్షణ కూడా ఇస్తామని తెలిపారు. ప్రజలు తమకు పదవులు ఇవ్వలేదని, బాధ్యత ఇచ్చారని , ఆ బాధ్యతను సక్రమంగా నెరవేర్చుతానని అన్నారు.

## చంద్రబాబుతో ఏపీ నూతన డీజీపీ భేటీ

అమరావతి : ఏపీ నూతన డీజీపీ ద్వారకా తిరుమలరావు సీఎం చంద్రబాబును ఛాంబర్‌లో శుక్రవారం కలిశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన చంద్రబాబును కలిసి డీజీపీగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూర్‌పాలెంలో మహిళ అత్యాచారం హత్య ఘటన కేసును సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

ఇంద్రకీలాద్రిని దర్శించుకున్న డీజీపీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమల రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంద్రకీలాద్రి అమ్మవారిని డీజీపీ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం ఆలయ అధికారులు అందజేశారు.



## శ్రీనగర్‌లో యోగా దినోత్సవ వేడుకలో ప్రధాని మోడీ

ప్రపంచం మేలు కోసం శక్తిమంతమైన సాధనంగా యోగాను ప్రపంచం భావిస్తున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం చెప్పారు, ప్రజలు గతం భారం లేకుండా వర్తమానంలో జీవించేందుకు యోగా దోహదం చేస్తుందన్నది ప్రపంచం భావన మోడీ తెలిపారు. శ్రీనగర్‌లోని ఎస్‌కెఐసిసిలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో యోగాభ్యాసకులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, తమ శ్రేయస్సు తమ చుట్టూ ఉన్న ప్రపంచం సంక్షేమంతో ముడిపడి ఉందని ప్రజలు గ్రహించేందుకు యోగా దోహదం చేసిందని చెప్పారు, 'ప్రపంచం మేలుకు శక్తిమంతమైన ఉపకరణంగా యోగాను ప్రపంచం చూస్తున్నది. గతం భారం లేకుంగా వర్తమానంలో మనం జీవించేందుకు యోగా తోడ్పడుతుంది' అని ప్రధాని పేర్కొన్నారు. 'మనం అంతర్గతంగా ప్రశాంతంగా ఉంటే ప్రపంచంపై సకారాత్మక ప్రభావం చూపగలండ సమాజంలో సకారాత్మక పరివర్తనకు కొత్త మార్గాలను యోగా సూచిస్తోంది' అని ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దాల్ సరస్సు

తీరంలో ఎస్‌కెఐసిసి మైదానంలో నిర్వహించవలసి ఉంది.కానీ, ఎడతెరిపి లేని వర్షం కారణంగా భవనం లోపలికి మార్చారు. ప్రపంచవ్యాప్తంగా యోగాసనాలు వేసేవారి సంఖ్య ప్రతి రోజు పెరుగుతోందని, యోగాసనాలు జనం దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారుతోందని మోడీ తెలిపారు. 'యోగా అభ్యాసకుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. నేను ఎక్కడికి వెళ్లినా యోగా ప్రయోజనాల గురించి నాతో మాట్లాగని (అంతర్జాతీయ) నేత ఎవరూ లేరు. అనేక దేశాల్లో యోగా జనం రోజువారీ జీవితాల్లో భాగంగా మారిపోతోంది' అని మోడీ తెలియజేశారు. ఆయన ఈ సందర్భంగా తుర్క్‌మెనిస్తాన్, సౌదీ అరేబియా, మంగోలియా, జర్మనీలను ఉదహరించారు. ఈ ప్రాచీన ధ్యాన ప్రక్రియ అక్కడ శీఘ్రంగా జనాదరణ పొందుతోందని ప్రధాని చెప్పారు. ఫ్రాన్స్‌లో యోగాకు ప్రాచుర్యం కల్పించడంలో చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు పొందిన 101 ఏళ్ల ఫ్రెంచ్ మహిళ చార్లొటి చాపిన్ గురించి ప్రధాని మోడీ ప్రస్తావించారు, యోగా ప్రపంచవ్యాప్తం కావడం వల్ల దాని గురించి ప్రజల భావనలో మార్పు వచ్చిందని, దాని గురించి సాధికార అవగాహనన కోసం భారత్‌కు మరింత మంది వస్తున్నారని మోడీ చెప్పారు.'జనం ఇప్పుడు ఫిట్‌నెస్ కోసం వ్యక్తిగత యోగా శిక్షకులను నియమించుకుంటున్నారు. కంపెనీలు తమ ఉద్యోగుల కోసం మనస్సు, శరీరం (ఫిట్‌నెస్) కార్యక్రమాల్లో యోగాను



చేరుస్తున్నాయి, అది జీవనోపాధికి కొత్త అవకాశాలు కల్పిస్తున్నది' అని ఆయన చెప్పారు. ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలను యోగా సూచిస్తోందని ప్రధాని తెలిపారు. 'యోగా కేవలం పరిజ్ఞానం కాదు. అది శాస్త్రం కూడా. ఈ సమాచార విప్లవ శకంలో అనేక సమాచార వనరులు ఉంటున్నాయి. ఏదో ఒక అంశంపై దృష్టి కేంద్రీకరించడం మానవ మస్తిష్కానికి ఒక సవాల్. దీనికి పరిష్కారం యోగాలో కూడా ఉంది. అది మనస్సు కేంద్రీకరించేందుకు దోహదం చేస్తుంది.

# సంపాదకీయం

శనివారం 22-06-2024

## ఓటరు చేతిలోనే పవర్ అస్త్రం

ఎన్నికలంటే లెక్కలు. రాజకీయసమీకరణాలు..కూడికలు...తీసివేతలు.. కానీ చివరికి ఏదో వస్తుందో అదే అన్సర్. చివరకు మిగిలేది అదే.. సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి.. కొత్త ప్రభుత్వాలు కొలువు తీరాయి. ఇక రాజకీయ పార్టీలు, నేతలు తప్పు ఎక్కడ జరిగిందని లెక్కలు వేసుకుంటున్నాయి. మెజార్టీలు ఎక్కడ తగ్గాయి.. ఎందుకు తగ్గాయి.. ఓటమికి కారణాలపై దృష్టి పెట్టాయి. అయితే పరిస్థితిలో ఈ ఎన్నికల్లో ఎవరికి ఏం మిగిల్చాయి. దేశంలోని కొద్ది మంది ముఖ్యనేతలకు ఈ ఎన్నికల తర్వాత చివరకు మిగిలిందేంటి అన్న విశ్లేషణ ఇప్పుడు చూద్దాం.. ఏ పార్టీని అధికారం పీఠం ఎక్కించాలన్నా వారిని గద్దె దించాలన్నా ఓటరు మహాశయుడే కీలకం అని మరోసారి సార్వత్రిక ఎన్నికలు తేల్చి చెప్పాయి. ఎన్ని రాజకీయ విన్యాసాలు చేసినా.. ఓటరు తాను నమ్మివారికి, నచ్చిన వారికి మాత్రమే ఓటు వేస్తాడని రుజువు చేశాయి ఈ ఎన్నికలు. అయితే ఈ ఎన్నికలను ఓటరు కోణంలో చూస్తే చివరకు మిగిలిందేంటి అన్న ప్రశ్న వేసుకుంటే ప్రతీ ఐదేళ్ల తర్వాత ఎంతటి బలమైన పాలకుడినైనా మార్చగలిగే శక్తి నాదే అన్న సంతృప్తి ఓటరుకు మిగిలింది.ప్రధాన నరేంద్రమోదీ విషయానికి వస్తే 400 మార్కు దాటుతామని పదే పదే చెప్పినా అంత సీన్ లేదు అంటు బొటాబొటి మార్కులతో నరేంద్రమోదీని ప్రధానిగా పాస్ చేశారు. మళ్లీ అవకాశం ఇస్తున్నామంటే.... కొంచెం జాగ్రత్తగా ఉండమని ఓటర్లు హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో 240 సీట్లే బీజేపీ గెల్చినా మళ్లీ అధికారంలోకి రాగలిగామన్న సంతృప్తి ఈ ఎన్నికల తర్వాత ప్రధాని నరేంద్రమోదీకి మిగిలింది.మోదీ తర్వాత దేశ రాజకీయాల్లో ముఖ్యమైన వ్యక్తి రాహుల్ గాంధీ. కాంగ్రెస్ అగ్రనేత. ఈ ఎన్నికల ద్వారా పని చేస్తే ఫలితం ఉంటుందని ఓటరు తీర్పు చెప్పి మరీ రుజువు చేశాడు. రెండు దఫాలుగా దేశంలో చేసిన పాదయాత్రకు చిహ్నంగా కాంగ్రెస్‌కు 99 సీట్లు కట్టబెట్టాడు. 2019 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ సీట్లు రెట్టింపు అయ్యాయి. అధికారంలోకి రాకపోయినా దరిదాపుల్లోకి ఇండియా కూటమిని తీసుకువచ్చామన్న తృప్తిని ఈ ఎన్నికలు మిగిల్చాయి. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను దేశ రాజకీయాల్లో నిలబెట్టగల సామర్థ్యం ఉందని రుజువు చేసుకున్న సంతృప్తి రాహుల్‌ది.యూపీకి వెళ్తే అఖిలేశ్ యాదవ్. హేమాహేమిల్లాంటి రాజకీయ ఉద్దండులు తమ రాష్ట్రం నుంచి పోటీలో ఉన్నా సమాజ్ వాదీ పార్టీని రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారు. అదే రాష్ట్రం నుంచి ప్రధాని మోదీ పోటీ చేసినప్పటికీ.. ఆయన్ని ఎదుర్కొని మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నారు. 80 ఎంపీ సీట్లకు బీజేపీ కూటమి 36 స్థానాలే గెల్చుకుంటే, సమాజ్ వాదీ ఉన్న ఇండియా కూటమి 43 స్థానాల్లో గెలిపించిన నేతగా అఖిలేశ్‌కు ఈ ఎన్నికలు జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చాయి.దీదీ మమతా బెనర్జీ మరో దఫా పశ్చిమ బెంగాల్ తన ఇలాఖా అని చాటి చెప్పారు. బీజేపీని అడ్డుకోవడంలో తనకు తిరుగులేదన్న సంకేతం ఈ ఎన్నికల ఫలితాల ద్వారా చెప్పగలిగారు. యూపీ, మహారాష్ట్ర తర్వాత అత్యధిక ఎంపీలున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్. ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్ 29 సీట్లలో గెలిచి సత్తా తగ్గలేదని నిరూపించుకుంది. 2019 ఎన్నికలతో పోల్చితే అదనంగా 7 సీట్లు గెల్చుకుంది. బీజేపీ 12 సీట్లే గెల్చుకుంది. 2019తో పోల్చితే 6 సీట్లు కోల్పోయింది. జాతీయ రాజకీయాల్లో తన పాత్ర ఎంతో కీలకమని, మోదీని అడ్డుకునే నేతల్లో తాను ఉన్నానన్న సంతృప్తి దీదీకి ఈ ఎన్నికలు మిగిల్చాయి.ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్‌లో 3 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. అయితే ఈ ఎన్నికల నేర్పింది పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఇద్దరు జైలు కెళితే పార్టీని నడిపే రెండో తరం నేతలు లేని పరిస్థితి. ఆ ప్రభావం పార్టీపై ఎలా ఉందో కేజ్రీవాల్‌కు నేర్పాయి. అంతా తానై నడిపిస్తే ఏ పరిస్థితి ఎదుర్కోవాల్సివస్తుందో ఈఎన్నికల ఫలితాలు ఓ పాఠం.విషయానికి వస్తే అత్యధిక కాలం ఓ రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తిగా రికార్డు కొడదామన్న బీజేడి అధినేత నవీన్ పట్నాయక్ ఈఎన్నికలు గట్టి దెబ్బ తీశాయి. అధికార పీఠాన్ని బీజేపీకి ఒదులుకోవాల్సిన పరిస్థితిని కల్పించాయి. 21 పార్లమెంట్ స్థానాల్లో 20 బీజేపీకి ఓటరు కట్టబెట్టారు. 145 అసెంబ్లీ స్థానాలకు బీజేపీ తొలిసారి 78 స్థానాలు గెలిచి అధికారం చేజిక్కించుకుంది. ప్రజలకు దూరంగా అధికారులతో ప్రభుత్వాన్ని నడపితే.. తమ తీర్పు ఇలా ఉంటుందన్న అనుభవాన్ని ఓటర్ ఈ ఎన్నికల ద్వారా రుచి చూపించారు.తమిళనాడు విషయానికొస్తే బీజేపీకి డోర్ తెరిచేది లేదంటూ తమిళ ఓటరు.. స్టాలిన్ కే విజయాన్ని కట్టబెట్టారు. 39 పార్లమెంట్ సీట్లలో డీఎంకే కూటమినే గెలిపించారు. హిందుత్వ ఎజెండా ఇక్కడ చెల్లదని తమిళ ఓటరు చెప్పకనే చెప్పారు. తన నాయకత్వానికి తిరుగులేదన్న ఆత్మవిశ్వాసం డీఎంకే అధినేత స్టాలిన్‌కు కట్టబెడితే... అమ్మ లేని పార్టీ అన్నాడీఎంకే నాయకత్వంపై ప్రశ్నలు తలెత్తే పరిస్థితిని కల్పించాయి.తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు కీలకనేతలకు మాత్రం ఈ ఎన్నికలు విషాదాన్ని నింపాయి. మరో ఇద్దర నేతల్లో ఆనందాన్ని నింపాయి. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టి, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు తెలుగు ఓటరు పట్టం కట్టారు. ఏపీలో చంద్రబాబు, పవన్ కూటమి సూపర్ హిట్ కొట్టగా, జగన్ ఈ ఎన్నికల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అధికారం శాశ్వతం కాదని, ఆ స్టీరింగ్ ఓటరు చేతిలోనే ఉందని తెలుగు ఓటర్ నిరూపించారు.

# తెరపైకి జగన్ విలాస జీవితం..!



విశాఖపట్టణం, జూన్ 21, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో సరిగ్గా రోడ్లను వేయలేకపోయారు. వాటికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేకపోయారు. నిధుల లేమి కారణంగా ఎన్నో ప్రాజెక్టులు ఆగిపోయాయి. గ్రామాల్లో వాటర్ ట్యాంకర్లు సరఫరా చేసినందుకు కోవిడ్ సమయంలో పేషంట్లకు భోజనాలు సరఫరా చేసినందుకు బిల్లులు చెల్లించాలని కానీ ప్రభుత్వం ఇవ్వడం లేదని చిన్న చిన్న కాంట్రాక్టర్లు లక్షల సంఖ్యలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. ప్రతీ వారం అప్పులు తీసుకు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ వివరాలు బయటకు రావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఏపీలో సీఎంగా జగన్ ఉన్నప్పుడు ఇష్టపడి కట్టుకున్న రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు దేశంలో వైరల్ టాపిక్ గా మారింది. 61ఎకరాల్లో మొత్తం ఏడు బ్లాకులు నిర్మించారు. లోటులో ఉన్న రాష్ట్రం... వారానికి మూడు, నాలుగు వేల కోట్లు ఆర్బీఐ దగ్గర అప్పు తీసుకు రానిదే రోజు గడవని రాష్ట్రంలో జగన్ తాను విశాఖ నుంచి పరిపాలన చేయాలన్న కోరికతో ఈ క్యాంప్ ఆఫీస్‌ను నిర్మంచుకున్నారు. జాతీయ మీడియా చానళ్లన్నీ జగన్ ప్యాలెస్ పై ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్నాయి. ఈ భవనంపై జరుగుతున్న ప్రచారం అబద్దమని చెప్పేందుకు కొంత మంది వైసీపీ నేతలు ఇంగ్లిష్ చానళ్లతో మాట్లాడుతూ ఇది జగన్ సొంత భవనం కాదని ప్రభుత్వ భవనం అంటున్నారు. ల అది రాష్ట్రపతి, ప్రధానుల విడిది కోసమంటూ చెబుతున్నారు. అయితే రాష్ట్రపతి , ప్రధానులు వస్తే ఎక్కడుండాలో వారికి ప్రత్యేకమైన విడిది నేవల్ బేస్‌లో ఉంటుందని గుర్తు చేస్తున్నారు. చేసిన తప్పును సమర్థించుకోవడానికి వారిపైకి నిందలేయడంపైనా విమర్శలు వస్తున్నాయి. ఒక్క విశాఖ రుషికొండ ప్యాలెస్ మాత్రమే కాదు.. తాడేపల్లి ప్రస్తుతం జగన్ ఉంటున్న నివాసంలోనూ పదుల కోట్లలో ఖర్చు పెట్టి సౌకర్యాలు కల్పించుకున్నారు. క్యాంపు కార్యాలయంలో ప్రస్తుతం వినియోగిస్తున్న ఫర్నిచర్, ఇతర సామగ్రి కూడా ప్రజాధనంతో కొనుగోలు చేసినవే.. దాన్ని సీఎం క్యాంపు కార్యాలయంగా ప్రకటించిన తర్వాత హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి హెచ్ బ్లాక్ నుంచి యూపీఎస్, కంప్యూటర్లను అక్కడికి తరలించారు. ఆయన మాజీ ముఖ్యమంత్రిగా మారిన తర్వాత క్యాంపు కార్యాలయంలో రాజకీయ భేటీలు మాత్రమే నిర్వహిస్తున్నారు. దాన్ని ప్రస్తుతం వైసీపీ కేంద్ర కార్యాలయంగా మార్చుకున్నారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్, ఇతర సామగ్రినే అక్కడ వాడుతున్నారు. ఇక కిటికీలు, వ్యూకట్టర్లు, ఏసీలు సహా మొత్తం ప్రజాధనంతోనే కొనుగోలు చేశారు. జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాధనం వినియోగించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఆ భవనం ప్రైవేటు కట్టడం అయినప్పటికీ భద్రత పేరుతో ఇంటి చుట్టూ ప్రహరీపై 20 అడుగుల ఎత్తులో ఐరన్ ఫెన్సింగ్ ప్రజాధనతోనే చేయించుకున్నారు. అమరావతిలో 8 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రజావేదికకు అనుమతులు లేవని కూల్చివేయించి.. తన విధ్వంస పాలన మొదలుపెట్టారు జగన్ అయితే మరోసారి సీఎం అవుతానన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో విశాఖకు రాజధాని మార్చాలని రుషికొండలో ఎలాంటి అనుమతులు లేకుండానే రాజప్రసాదం కట్టించారు .. దానిపై కేసులు పెడితే కోర్టుకు కూడా తప్పుడు సమాచారం అందించారు. పర్యావరణ ఉల్లంఘనలు జరిగాయని ఇప్పటికే హైకోర్టు నియమించిన కమిటీ తేల్చింది. హైకోర్టు నిర్ణయం రావాల్సి ఉంది. ఇవి మాత్రమే కాదు.. జగన్ కుటుంబానికి చెందిన సాక్షి దినపత్రిక, భారతి సిమెంట్స్ కూడా అత్యధిక కొనుగోలు దారు ఏపీ ప్రభుత్వమే. సాక్షి పత్రిక సర్క్యూలేషన్ లో సగానిపైగా ప్రజల డబ్బుతోనే కొనపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వాలంటర్లు ఇలా అందరితో కొనిపించారు. ఇక భారతి సిమెంట్స్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఏపీలో జరిగిన ప్రతి నిర్మాణానికి భారతి సిమెంట్స్ వాడారు. రేటు పెంచి మరీ అందరూ కొనుగోలు చేసేలా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడికి వెళ్లాలన్నా స్పెషల్ ఫ్లైట్లే. రెండు కిలోమీటర్లకు హెలికాప్టర్ రైడ్ ఉపయోగి?సతారు. ప్రజాధనాన్ని ఇలా సొంతానికి వాడుకున్న ఒక్కరంటే ఒక్క సీఎం కూడా చరిత్రలో ఉండరన్న విమర్శలు అందుకే వస్తున్నాయి. ముఖ్యమంత్రి అయితే మాత్రం ఇంత విచ్చలవిడిగా ప్రజాధనాన్ని సొంత ఖర్చులకు ఎలా చేసుకుంటారన్న ప్రశ్నలు సామాన్యుల దగ్గర నుంచి వస్తున్నాయి. ముఖ్యమంత్రి ప్రజాసొమ్ముకు కస్టోడియన్. ప్రజలు శ్రమ చేసి రూపాయి రూపాయి పన్నులుగా కడితే వచ్చే సొమ్మును అంతే జాగ్రత్తగా ప్రజోపయోగం కూడా వాడాలి. ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారంటే.. తనకు ప్రజల సొమ్ముపై తనకు పేటెంట్ ఉన్నట్లు ఇష్టానుసారం ఖర్చుచేయడానిక అవకాశం లేదు. కానీ ఇప్పుడా ఆలోచన అధికారంలోకి వచ్చే వారికి ఉండటం లేదు.

### బయిటకు వస్తున్న దుబారా ఖర్చులు

మిళనాడులో అధికారంలోకి వచ్చిన స్టాలిన్ దుబారా ఖర్చులు తగ్గించేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. అసెంబ్లీలో క్యాంటీన్ ను మూయించారు. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు ఎవరికి వారు ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులకు ఇష్టం లేకున్నా.. ప్రజల మధ్య చులకన అవుతామని భావించి ఎవరూ నోరు మెదపలేదు. కానీ తాను ఒక నిరుపేద ముఖ్యమంత్రినని.. పెత్తందారులతో పెద్దయుద్ధమే చేస్తున్నానని నిన్నటి వరకు ఏపీని పాలించిన జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఆయన అధికారం నుంచి దూరమైన నాటి నుంచి ఆయన పేద కాదు.. ధనిక సీఎం అని ఒక్కొక్క ఘటన వెలుగులోకి వస్తోంది. మొన్నటికి మొన్న రుషికొండలో కళ్ళు బైర్లు కమ్మే నిర్మాణాలు బయటకు వచ్చాయి. 500 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆ భవనాల్లో ప్రతి కట్టడం ఒక అద్భుతమే. ఆ విషయం అలానే ఉండగా.. జగన్ సర్కార్ కౌన్సిల్ సమావేశం నాడు టీ ఖర్చు అక్షరాలా రూ.4,12,000 (నాలుగు లక్షల 12 వేల రూపాయలు).ఒక్కరోజులో నాలుగు లక్షల రూపాయల విలువ చేసే టి, కాఫీ తాగేసారంటే ఈ పేద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంత ఆకలితో ఉన్నారో అర్థమవుతుంది. అయితే ముందస్తుగానే అంచనా వేసి మరి టీ, కాఫీ కోసం నిధులు కేటాయించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 2021 డిసెంబర్ 10న కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆరోజు టి, కాఫీ, స్నాక్స్ ఖర్చు కోసమని రూ.4,12,000 అవసరమని ముందుగానే ఎస్టిమేషన్ తయారు చేశారు. ప్రస్తుతం ఈ ఎస్టిమేషన్కు సంబంధించి ధ్రువీకరణ పత్రం ఒకటి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఒక్కరోజులో అంత ఎలా తాగారు రా? నీళ్లు కూడా తాగకుండా.. కాఫీ,టీలు మాత్రమే తాగారా ఏంట్రా? అంటూ నెటిజెన్లు కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యంగా టిడిపి శ్రేణులు ట్రోల్ చేస్తున్నారు.ఆంధ్ర పేద రాష్ట్రం అని చెప్పుకునే జగన్ దీనికి సమాధానం చెప్పాలన్న డిమాండ్ పెరుగుతోంది. సిబిఎన్ ఎగైన్ పేరిట పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. రుషికొండలో నిర్మాణాల విషయంలోనే వైసీపీ చుట్టూ పెద్ద ఎత్తున వివాదాలు నడుస్తున్నాయి. అక్కడ నిర్మాణాలు, కట్టడాలు.. ఇలా ఒకటేమిటి ప్రతి అంశము వైరల్ గా మారింది. వైసీపీ నుంచి దిద్దుబాటు చర్యలకు నేతలు దిగుతున్నా ప్రజల్లోకి బలంగా చర్చికెళ్ళింది. ఇప్పుడు టీ, కాఫీ, స్నాక్స్ అంటూ ప్రచారం ప్రారంభమైంది. వైసీపీ హయాంలో జరిగిన దుబారా ఖర్చు బయట పెట్టాలన్నది లక్ష్యంగా కనిపిస్తోంది. మున్ముందు ఇలాంటి పోస్టులు మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# చంద్రబాబుకు ఆర్థిక సవాళ్లు



విజయవాడ, జూన్ 21, ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సవాళ్లను ఎదుర్కొనున్నారు. టీడీపీ కూటమిలో జనసేన, బీజేపీ ఉన్నాయి. వాటితో సంప్రదించే ఏ నిర్ణయమైనా తీసుకోవాలి. ఆ పార్టీలు అడ్డు చెబితే, ఆ నిర్ణయం అమలుకు నోచుకోదనేది స్పష్టం.చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పేరుతో భారీగా సంక్షేమ పథకాలను ప్రకటించారు. వాటి అమలుకు ఏడాదికి దాదాపుగా రూ.80 వేల కోట్లు నుంచి రూ.లక్ష కోట్లు వరకు అవుతాయని అంచనా. గత ప్రభుత్వం ఇచ్చిన కొన్ని సంక్షేమ పథకాలకే ఐదేళ్లలో రూ.2.70 లక్షల కోట్లు ఖర్చు చేశారు.అయితే టీడీపీ కూటమి ఇచ్చిన హామీలతో ఏడాదికి దాదాపుగా రూ.80 వేల కోట్లు నుంచి రూ.లక్ష కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. గతం కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఏపీలో ఆర్థిక పురోగతి ఆశించినంతగా పెరగటం లేదు. పథకాలను అమలు చేస్తే అప్పులు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికీ లోటు బడ్జెట్ కనబడుతుంది. సంక్షేమ పథకాల్లో ప్రధానంగా 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18,000 ఇవ్వాలి. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు మహిళలకు ఏడాదికి రూ.18,000 ఇచ్చారు. కానీ చంద్రబాబు ఏకంగా 19 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు వరకు గల మహిళలకు ఇస్తానన్నారు. దీనివల్ల ఇప్పుడున్న లబ్ధిదారుల సంఖ్య మూడింతలు, నాలుగింతలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడుతుంది.అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఆర్టీసీ నష్టాల్లో ఉంది. ఇప్పుడు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే, ఆర్టీసీ మరింత నష్టాల్లోకి వెళ్తుంది. ఉచిత బస్ ప్రయాణానికి అయిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. దీనివల్ల ఆర్థికంగా భారం పడనుంది.అమ్మఒడి పథకంతో ప్రస్తుతం స్కూల్‌కి వెళ్లిన విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇస్తున్నారు. ఇది కుటుంబంలో ఒక విద్యార్థికే ఇస్తున్నారు. అయితే ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే, అంతమందికీ 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15,000 ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనివల్ల లబ్ధిదారులు సంఖ్య భారీగా పెరుగుతుంది. ఫలితంగా ఆర్థిక భారం పెరుగుతుంది.అలాగే సామాజిక పెన్షన్ రూ.3,000 నుంచి రూ.4,000లకు పెంపు, అలాగే వికలాంగుల పెన్షన్ రూ.6,000 పెంపు, బీసీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తానని ప్రకటించారు. దీనివల్ల పెన్షన్ లబ్ధిదారులు నాలుగు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు పెన్షన్ 60 ఏళ్లు నిండిన వారికి ఇస్తున్నారు. అంటే పదేళ్ల వ్యవధిలో నాలుగు రెట్లు లబ్ధిదారులు పెరుగుతారు. దీనివల్ల ఆర్థిక భారం భారీగా పెరుగుతుంది. నిరుద్యోగ భృతి నెలకు మూడు వేలు ఇస్తామని ప్రకటించారు. దీనివల్ల కూడా ఆర్థిక భారం పడనుంది. కోట్ల రూపాయాలు ఖర్చు కానుంది.అలాగే రైతులకు ఏడాదికి రూ.20 వేలు హామీ అమలు చేయాలంటే, చాలా వరకు నిధులు అవసరం అవుతాయి. అయితే ఇందులో రూ.6,000 కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద ఇస్తుంది. మిగిలిన రూ.14,000 రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. ఇందుకోసం కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అన్నా క్యాంటీన్లు వంటి వాటికి కూడా కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. నిరుద్యోగం భృతి పేరుతో ప్రతి నెల నిరుద్యోగ యువతకు రూ.3,000 ఇస్తామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు లక్షల్లో ఉన్నారు. దీనివల్ల కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉందిసంక్షేమ పథకాలతో ఆర్థిక భారం పెరగడంతో పాటు అప్పులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. రాష్ట్ర విభజన జరిగిన తరువాత వచ్చిన అప్పులతో పాటు చంద్రబాబు హయంలో కూడా భారీగా అప్పులు పెంచేశారు. చంద్రబాబు తరువాత జగన్మోహన్ రెడ్డి కూడా అప్పులు చేశారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబే పీఠం ఎక్కారు. సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడానికి అప్పులు భారీగా పెరుగుతాయి. రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం వంటివి కూడా చేయాల్సి ఉంది.

## అనంతలో కాడెడ్లుగా చిన్నారులు

అనంతపురం, జూన్ 21,వ్యవసాయంపై మక్కువ ఆ రైతును నిలవనీయలేదు. ఆ స్థోమత లేకపోయినా బిడ్డల్నే కాడెద్దులుగా చేసి పొలంలో కలుపు మొక్కలు తీశాడు. ఇప్పుడు ఈ దృశ్యాలు వైరల్‌గా మారుతున్నాయి. బడికి పోవాల్సిన ఆ చిన్నారులు కాడెద్దులుగా మారిన ఘటన అనంతలో రైతులు పడుతున్న కష్టానికి ఉదాహరణగా చెబుతున్నారు. రాయలసీమ జిల్లాల్లో వర్షాలు పడటంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. పెరిగిపోయిన ఖర్చులకు తగిన ఆదాయం లేక చాలా మంది రైతులు తమ వద్ద ఉన్న ఎద్దులు, ఇతర సామాగ్రి అమ్మేశారు. కొందరు పొలాలను కూడా వదిలించుకున్నారు. కానీ మరికొందరు భూమిపై ఉన్న మక్కువతో ఖర్చులు సాగును మాత్రం కొనసాగిస్తున్నారు. అలాంటి ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తిరుగుతున్నాయిప్రస్తుత కాలంలో రైతులకు వ్యవసాయం గుదిబండల మారింది. వర్షాలు వచ్చాయంటే చాలు రైతులు ఎన్నో ఆశలతో పొలాల్లో సాగుకు సిద్ధమవుతారు. మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ ఖర్చులు అధికం అవుతుండడం రైతులకు భారంగా మారుతుంది. విత్తనం వేసుకోవడానికి ముందుగా తమ పొలాలలో సేద్యం, కలుపులు తీసుకోవడం కూలీల ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే వర్షం ఇచ్చిన ఆనందం కంటే సాగు ఖర్చులు తలచుకొని భయపడాల్సి వస్తుంది. మన చూసిన ఈ ఫొటోలు అనంతపురం జిల్లా కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో శార్దానప్ప అనే రైతు తన పొలంలోనిది. టమాటో పంట సాగు చేసే శార్దానప్ప ఈసారి కూడా పంట వేసేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పొలంలో కలుపు మొక్కలు పెరిగాయి.కలుపు మొక్కలు తొలగించేందుకు కూలీలను పురమాయించాలి. దానికి చాలా ఖర్చు చేయాలి. దున్నించాలి అంటే ఎద్దులు లేకపోయే. వేరే వాళ్లకు చెబితే బాడుగ ఎక్కువ ఇవ్వాలి. ఎద్దులు కొనే స్తోమలేని రైతు కుటుంబం సాయం తీసుకున్నాడు. ట్రాక్టర్‌తో సేద్యం చేయించాలంటే కూడా ఖర్చు మేపెడు అవుతుంది. పొలాన్ని వదిలేద్దామా అంటే మనసు ఒప్పుకోవడం లేదు. చేసేదిలేక కలుపు తీసేందుకు తన ఇద్దరు కుమారుల సాయం తీసుకున్నాడు. వారినే కాడెద్దుల్లా మార్చాడు. పుస్తకం పట్టి చదువుకోవలసిన బిడ్డలు ఇలా కాడె పడుతుంటే మనసు చివుక్కుమన్నా శార్ధనప్పకు తప్పలేదు. ఆయన పెద్ద కుమారుడు కార్తీక్ ఇంటర్ చదువుతున్నాడు. రెండో కుమారుడు రాణా ప్రతాప్ పదో తరగతి చదువుతున్నాడు. పని పూర్తి అయిన తర్వాత వారిని చదువుకు పంపించాడు. వీరిద్దరితో శార్ధనప్ప తన టమోటా పంటలో పెరిగిన కలుపు మొక్కలు తీయించాడు. స్థానిక రైతులు వారి వీడియో ఫోటోలను తీశారు. ఇవి అనంతపురం జిల్లాలోని రైతుల కష్టాలకు అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. చిన్నారులు పొలంలో కలుపు నివారణకు తండ్రితోపాటు కాడెడ్లుగా మారి చిత్రాలు చూసినా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పందించారు. వెంటనే ఇద్దరు చిన్నారులను తాను చదివిస్తానని చెప్పారు. వ్యవసాయ ఖర్చులు కూడా తానే భరిస్తానని ఎమ్మెల్యే ఆ రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# భరోసా ఇచ్చేందుకు యాత్ర

విజయవాడ, జూన్ 21,వైసీపీ అధినేత జగన్ ఓదార్పు యాత్ర చేపట్టడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమిని తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను, రాజకీయ దాడుల్లో గాయపడిన వారిని పరామర్శించాలని జగన్ నిర్ణయించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గురువారం జగన్ అధ్యక్షతన వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగన్ ప్రధానంగా పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులపై జరుగుతున్న దాడులపై చర్చించినట్లు సమాచారం.ఈ సమావేశంలో మాట్లాడిన జగన్ ఓటమి భావనను మరిచిపోవాలని నేతలకు సూచించారు. అంతే కాకుండా ప్రతీ ఇంటికీ తలెత్తుకుని పోవాలని తెలిపారు. కాలం గడిచే కొద్దీ మళ్లీ ప్రజల అభిమానం వ్యక్తం అవుతుందని, భవిష్యత్తులో రికార్డు స్థాయిలో గెలుస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ సానుభూతి పరుల మీద, కార్యకర్తల మీద దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వారందరికీ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపై ఉందని గుర్తు చేశారు.ఈ క్రమంలోనే రాజకీయ దాడుల్లో గాయపడిన వారితో పాటు వైసీపీ ఓటమి బాధతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించాలని జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఓదార్పు యాత్ర కారణంగా క్రింది స్థాయిలో ఉండే నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడంతో పాటు రాజకీయ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం.ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందింది. జగన్‌కు వయసుతోపాటు సత్తువ కూడా ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలతో కలిసి చేసే పోరాటాల్లో వైఎస్సార్‌సీపీకి, జగన్‌కు ఎవ్వరూ సాటిరారని అన్నారు. ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేస్తామని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవారి పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి? నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటాయన్నారు. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయని కామెంట్స్ చేశారు.ఓటమి భావనను మరిచిపోవాలని నేతలకు జగన్ సూచించారు. మంచి చేశామని? ప్రతీ ఇంటికీ కూడా మనం తలెత్తుకుని పోగలమన్నారు. కాలం గడిచే కొద్దీ మన పట్ల మళ్లీ అభిమానం వ్యక్తమవుతుందని? మళ్లీ మనం రికార్డు మెజార్టీతో గెలుస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా మన కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారని, ఆస్తులను కూడా ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వారందరికీ నేతలు భరోసా ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. ప్రతీ అభిమానికీ, కార్యకర్తకూ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని గుర్తు చేశారు.ఈ భేటీకి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు నేతలు తోడుగా ఉండాలని జగన్ దిశానిర్దేశం చేశారు. రాజకీయదాడుల్లో గాయపడిన వారిని పరామర్శించాలని? వారిలో ఆత్మస్థైర్యం నింపాలని సూచించారు. రాబోయే రోజుల్లో తాను కూడా నేరుగా వచ్చి కార్యకర్తలను కలుస్తానని చెప్పారు. ప్రతీ కార్యకర్తనూ కలిసి వారికి భరోసానిచ్చే కార్యక్రమం చేస్తానని చెప్పుకొచ్చారు.మన పార్టీ కోసం కష్టపడుతూ?. జెండాలు మోసిన కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఉన్నవారి నుంచి ప్రలోభాలు ఉంటాయని?. వాటి ఎదుర్కొనే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులకు తోడుగా ఉండాలని చెప్పారు. కార్యకర్తలను, నేతలను పిలిచి మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని?. ఓటమిని మరిచిపోయి పని చేసుకోవాలన్నారు.175 సీట్లు సాధిస్తామని ధీమాగా చెప్పిన వైసీపీ నేతలు 11 సీట్లలో మాత్రమే గెలిచి.. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేదు. భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెట్టిన జగన్ వైసీపీ నేతలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానించి వారికి దిశానిర్దేశం చేశారు

శ్రీ ప్రస్థానం
తెలుగు దినపత్రిక



# ఆ రెండు టీడీపీ కోటాలోకే

విజయవాడ, జూన్ 21, ఎన్నికల ముందు నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేసిన వైసీపీ తన గొయ్యి తానే తవ్వుకున్నట్లైంది. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు, స్థానిక సంస్థల కోటాలో గెలుపొందని మరో ఇద్దరిని అనర్హులుగా ప్రకటించడంతో మండలిలో వైసీపీ బలం తగ్గింది. వేటు వేయకుండా ఉంటే కనీసం ఆ నలుగురు టెక్నికల్‌గా అయినా వైసీపీ సభ్యులుగా సభలో ఉండేవారు. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఆ రెండు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. వైసీపీకి సభలో కనీసం పోటీ చేసే బలం కూడా లేకపోవడంతో ఆ రెండు స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. టీడీపీ నుంచి మండలిలో అడుగుపెట్టే ఆ ఇద్దరు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికలకు ముందు టీడీపీకి మద్దతు పలికారని ఎమ్మెల్సీలపై అర్థరాత్రి పూట అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం.. అయితే అది ఆ పార్టీకే రివర్స్ అవుతోంది. ఎందుకంటే ఆ ఖాళీలన్నీ టీడీపీ ఖాతాలో చేరిపోతున్నాయి. మొత్తం నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేశారు. అందులో ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఉన్నారు. మరో ఇద్దరు స్థానిక సంస్థల కోటాలో గెలిచారు. కడప జిల్లాకు చెందిన సి.రామచంద్రయ్య, అనంతపురం జిల్లాకు చెందిన ఇక్బాల్ ఎమ్మెల్యే కోటాలో వైసీపీ ఎమ్మెల్సీలుగా గెలిచారు. వారిద్దరు టీడీపీలో చేరడంతో అనర్హత వేటు వేయించారు జగన్.ఆ ఇద్దరు

## 45 నుంచి 40కి తగ్గిన బలం

రాజీనామాలు ఇచ్చినా అనర్హతా వేటు వేయించారు. ఇప్పుడు ఉపఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు జులై 2 తుది గడువిచ్చింది. ఉపసంహరణకు ఆ నెల 5 వరకు గడువు ఉంది. జులై 12న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఇప్పుడు ఉన్న బలాబలాలను చూస్తే 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న వైసీపీకి అసలు పోటీ చేసే చాన్స్ కూడా లేదు. అంటే రెండు స్థానాలు ఏకగ్రీవం అవుతాయి. అనర్హతా వేటు వేయకపోతే.. కనీసం సాంకేతికంగా అయినా వారు వైసీపీ సభ్యులుగా ఉండేవారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తామన్న ధీమాకు పోయి.. ఆ అవకాశాన్ని కూడా కోల్పోయింది.2018లో వైసీపీలో చేరిన సి.రామచంద్రయ్యను. 2021లో ఎమ్మెల్సీ పదవి వరించింది.ప్రస్తుతం ఆయనకు మరో మూడేళ్లకుపైగా పదవీకాలం ఉంది. టీడీపీలో రాజకీయం జీవితం ప్రారంభించి మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన రామచంద్రయ్య తర్వాత పీఆర్పీ బాట పట్టి.. దాని విలీనం తర్వాత కాంగ్రెస్ చలవతో ఎమ్మెల్సీ అయ్యి, మరో సారి మంత్రిగా కూడా పనిచేశారు .. తర్వాత వైసీపీలో చేరి పదవి దక్కించుకున్నారు. కాంగ్రెస్, వైసీపీల్లో ఉన్నప్పుడు ఆయన చంద్రబాబును ఒక రేంజ్లో టార్గెట్ చేసిన చరిత్ర ఉంది. ఆ క్రమంలో ఈ సారి టీడీపీ ఆయనకు మరో అవకాశం ఇవ్వడం డౌటే అంటున్నారు.మరో మాజీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ అనంతపురం జిల్లాలోని హిందూపురం నేత .. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి హిందూపురంలో నందమూరి బాలకృష్ణపై పోటీ చేసి 18 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఆయన్ని 2019లో ఎమ్మెల్సీని చేసింది. 2021లో రెండో సారి ఎమ్మెల్యే కోటాలో మరోసారి ఎమ్మెల్సీ అవకాశమిచ్చింది. ఆయన పదవీ కాల 2027 మార్చి వరకు ఉంది. హిందూపురం నుంచి మరోసారి పోటీ చేయాలని భావించిన ఇక్బాల్‌కు జగన్ టికెట్ నిరాకరించడంతో.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రికమండేషన్‌తో బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దీపికను తీసుకొచ్చి హిందూపురంలో బాలయ్యపై నిలబెట్టిన వైసీపీ బొక్కబోర్లా పడింది. ఇక్బాల్ చేరిక టీడీపీకి ప్లస్ అయి.. 32,597 ఓట్ల మెజార్టీతో బాలయ్య హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. ఆ క్రమంలో ఈ సారి మాజీ ఐపీఎస్ అయిన ఇక్బాల్‌కు మైనార్టీ కోటాలో చంద్రబాబు ఛాన్స్ ఇస్తారంటున్నారు.ఇక రెండో స్థానానికి టీడీపీ ఎవరికి అవకాశం ఇస్తుందనేది ఆసక్తి రేపుతోంది. రేసులో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముందు కనిపిస్తున్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ కోసం తన సీటు త్యాగం చేసిన ఆయన పవన్ విజయంలో కీలక పాత్ర పోషించారు. పవన్ 70,279 మెజార్టీతో తొలిసారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడం వెనుక వర్మ పోషించిన రోల్‌ని ఎవరూ కాదనలేదు. అసలు వర్మ సీటు త్యాగం చేసినప్పుడే మొట్టమొదటి ఎమ్మెల్సీ పదవి ఆయనకు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి ఉన్నారు. ఆయన్ని ఎమ్మెల్సీ చేయాలని పవన్ కూడా పట్టుబట్టే అవకాశం కనిపిస్తుంది.ఇక విశాఖపట్నంకు చెందిన వంశీకృష్ణయాదవ్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన దానికి రాజీనామా చేసి విశాఖ సౌత్ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన రాజీనామాను ఆమోదించకుండా వైసీపీ అనర్హత వేటు వేసి విమర్శలు మూటగట్టుకుంది. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా 2021లో ఎన్నికైన ఇందుకూరి రఘురాజుపై కూడా వేటు పడటంతో ఆ స్థానం కూడా ఖాళీ అయింది.58 మంది సభ్యులున్న శాసనమండలిలో వైసీపీకి 45 మంది సభ్యులుండే వారు. ఇప్పుడీ నలుగురూ దూరమయ్యారు. మరోవైపు గుంటూరు జిల్లా నుంచి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఉన్న గురజాల మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికల ముందు వైసీపీకి రాజీనామా చేశారు. వైసీపీ ఘోర పరాజయంతో మరింత మంది ఎమ్మెల్సీలు కూటమికి జైకొట్టే పరిస్థితి కనిపిస్తుంది. మొత్తానికి ఇప్పటికైతే కొత్త ప్రభుత్వంలో శాసనమండలి సమావేశాలు మొదలుకు కాకుండానే ఆ పెద్దల సభలో వైసీపీ బలం 45 నుంచి 40కి పడిపోవడం విశేషం.

# ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి

### ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి

కౌతాళం ,మనం ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి అని. ప్రతి ఒక్కరూ యోగ చేయడం సాధన చేయాలి అని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా కౌతాళం పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో కలిసి యోగ సాధన చేశారు ప్రతి ఒక్కరు యోగా చేయడం ద్వారా తమ శరీరంలో అనారోగ్యాన్ని అనేక సమస్యల నుంచి కాపాడుకోవచ్చు అని అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా మండల కార్యాలయంలో కూడా ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీడీవో సిబ్బంది యోగ నిర్వహించారు. మానసిక ఒత్తిడిలకు దూరం చేసి మనసును ప్రశాంతంగా నిర్భయ పరుస్తుందని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా పేర్కొన్నారు.

# అసెంబ్లీకి దూరంగా జగన్...

విజయవాడ, జూన్ 21, ఏపీ అసెంబ్లీకి హాజరుపై జగన్ పార్టీ శ్రేణులకు స్పష్టతనిచ్చారు. వెళ్తానని కానీ.. వెళ్ళనని కానీ సూటిగా సమాధానం చెప్పలేదు. కనీసం పార్టీ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వనూ లేదు. కానీ హాజరైతే ఎదురయ్యే పరిణామాల విషయంలో మాత్రం ఆయన ఫుల్ క్లారిటీతో ఉన్నారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు అండ్ కోకు ఎదురైన పరిణామాలే తమకు ఎదురవుతాయని జగన్ ఊహించారు.కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని.. సీటు కూడా కేటాయించారని.. మైకు కూడా ఇవ్వరని గుర్తు చేశారు జగన్. వెళ్లే వాళ్ళు వెళ్లని.. ఉండేవారు ఉండనని జగన్ తేల్చి చెప్పడం విశేషం. ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులపాటు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు, వైసీపీ అధినేత జగన్ తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు రేపు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశానికి హాజరు కావాలా? వద్దా? అని జగన్ తర్జనభర్జన పడుతున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు, ఓడిన అభ్యర్థులు, కీలక నాయకులతో జగన్ భేటీ అయ్యారు. వారితో సుదీర్ఘంగా చర్చించారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్దామని కొందరు.. వద్దని కొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చివరకు అధినేత జగన్ నిర్ణయానికే వదిలేశారు.175 నియోజకవర్గాలకు గాను వైసీపీ 11 చోట్ల మాత్రమే విజయం సాధించింది. గెలిచిన వారిలో జగన్ ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. మిగతా ఎనిమిది మంది వెనుకబడిన వర్గాలకు చెందిన వారే. బలమైన వాయిస్ ఉన్నవారు ఒక్కరు లేరు. అందుకే అసెంబ్లీకి వెళ్లి ప్రమాణం మాత్రమే చేసి రావాలని నాయకులకు తేల్చి చెప్పారు. తాను కూడా వస్తానని.. తరువాత సభలకు వెళ్లాలా? వద్దా? అనే విషయంపై ఎవరికి వారు నిర్ణయించుకోవాలని సూచించారు. తాను ఎవరిని వద్దని కానీ.. వెళ్లాలని కానీచెప్పబోనని తేల్చి చెప్పారు. ‘ అసెంబ్లీకి వెళ్లినా మైక్ ఇవ్వరు. పైగా హేళన చేస్తారు. ఇవన్నీ భరించడం అవసరమా? మీ ఇష్టం. వెళ్లే వాళ్లను వద్దని చెప్పను. వెళ్ళమని కూడా చెప్పను. అది మీ ఇష్టం. వెళ్తే కానీ బాగుండదని కొందరు అంటున్నారు. అది మీ ఇష్టానికి వదిలేస్తున్నాను. నేను ప్రజల మధ్యకు వెళ్తాను. ప్రజలతోనే ఉంటాను. మన వాయిస్ ప్రజల మధ్య వినిపిస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నా’ వన్ టు జగన్ వ్యాఖ్యానించారు. దీంతో జగన్ మాటను జవదాటని వారంతా.. తాము కూడా అసెంబ్లీకి వెళ్లకూడదని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చారు.

# నారా లోకేష్ బాటలో కొల్లు రవీంద్ర

### వారంలో ఒక రోజు మచిలీపట్నంలో ప్రజాదర్బార్

### తన జన్మదిన వేడుకల్లో ప్రకటించిన మంత్రి కొల్లు రవీంద్ర

### మచిలీపట్నంలో ఘనంగా కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

మచిలీపట్నం,జన్మదిన నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం నాడు వేలాది మంది అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసారు. నిత్యం మచిలీపట్నం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వారంలో ఒకరోజు ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటా. నని అన్నారు. ప్రజా సమస్యల తెలుసుకునేందుకు మంగళగిరిలో ఇప్పటికే ప్రజాదర్బార్ ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. లోకేష్ బాటలోనే నడిచేందుకు మంత్రి కొల్లు రవీంద్ర సిద్ధమయ్యారు.

# ఆగని ఫర్నిచర్ రచ్చ

గుంటూరు, జూన్ 21, అప్పట్లో ఉమ్మడి అసెంబ్లీ ఫర్నిచర్ కొంత అప్పటి స్పీకర్ కోడెల శివప్రసాదరావు క్యాంపు ఆఫీసులో ఉండేది. ప్రభుత్వం మారాక దానిని తీసుకెళ్లాలని.. లేకపోతే ఆ ఫర్నిచర్‌కి ధర చెల్లిస్తానని ఆయాన లేఖ రాసి.. తన తర్వాతి స్పీకర్ తమ్మినేనికి సమాచారం కూడా ఇచ్చారు. అయినా వాటన్నిటినీ పక్కనపెట్టి మాజీ స్పీకర్‌పై దొంగతనం కేసు పెట్టి అవమానించారు. ఇప్పుడు మాజీ సీఎం జగన్ క్యాంపుగా మార్చుకున్న తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రభుత్వ ఫర్మీచరే ఇంకా వాడుతున్నారు. నాడు మాజీ స్పీకర్‌పై దొంగ ముద్ర వేసిన మాజీ సీఎంపైన కూడా అదే దొంగతనం కేసు పెట్టాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.సీఎం అయ్యే నాటికే తాడేపల్లిలో ప్యాలెస్ కట్టుకున్న జగన్ సీఎం అయ్యాక ప్రభుత్వ సొమ్ముతో దాన్ని ముస్తాబు చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే అప్పుడు జగన్ పేషీలో పనిచేసిన కార్యదర్శులు, నామినేటెడ్ సలహాదారులు కూడా ప్రభుత్వ ఫర్మీచర్‌నే వాడుకున్నారు. వారి పదువుల పోయి రోజులు గడుస్తున్నా ఇంకా ఫర్మీచర్ అప్పగించలేదని అధికారుల చెప్తున్నారు. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం 15 రోజుల్లో.. ఫర్నీచర్, ఇతర సామాగ్రిని అప్పగించాలని నిబంధన ఉంది. ఆ క్రమంలో వారందరికీ ఫర్నీచర్‌తో పాటు ఇతర సామాగ్రిని పంపాలని జీఏడి నోటీసులు పంపినట్లు ప్రచారం జరుగుతోంది.కోట్లకొద్దీ ప్రజాధనంతో మాజీ సీఎం జగన్ ఇంట్లో ఫర్నిచర్ ఏర్పాటు చేసుకున్నారంటున్నారు. దానికి సంబంధించిన జీఓలు కూడా ఉన్నాయంట. 2019లో టీడీపీ ఓటమి తర్వాత మాజీ స్పీకర్, టీడీపీ సీనియర్ లీడర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుపై ఫర్నిచర్ దొంగగా ముద్ర వేసి కేసులు పెట్టింది జగన్ సర్కారు. అప్పటి నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో ఫిర్యాదు ఇప్పించి మరీ కేసు నమోదు చేయించారు.అప్పట్లో వివాదాస్పదమైన ఫర్నిచర్ హైదరాబాద్‌లో ఉమ్మడి అసెంబ్లీకి సంబంధించింది. ఏపీ వాటాగా అందులో కొంత ఫర్నిచర్‌ను లారీల్లో అమరావతికి పంపారు. పెద్ద పెద్ద టేబుళ్లు, పాత కుర్చీలు అందులో ఉన్నాయి. అప్పటికే అమరావతిలోని అసెంబ్లీలో పూర్తిస్థాయి ఫర్నిచర్‌ను సమకూర్చుకున్నారు. కొత్త అసెంబ్లీలో పెట్టడానికి ఖాళీ లేకపోవడంతో వాటిని తన క్యాంపు కార్యాలయంలో పెడితే వాడుకుంటానని స్పీకర్ కోడెల చెప్పడంతో దాంతో అక్కడకు పంపారు.2019 ఎన్నికల్లో టీడీపీతోపాటు కోడెల కూడా

## మీకో రూల్... మాకో రూలా...అంటూ కృశ్చన్

ఓడిపోయారు. వైసీపీ పగ్గాలు చేపట్టిన వెంటనే కోడెల అసెంబ్లీ కార్యదర్శికి ఫోన్ చేసి తన క్యాంపు కార్యాలయంలో అసెంబ్లీకి సంబంధించిన ఫర్నిచర్ ఉందని తీసుకెళ్లాలని చెప్పారు. అసెంబ్లీ కార్యదర్శికి ఒక లేఖ కూడా రాశారు. పాత ఫర్నిచర్‌కు రేటు నిర్ణయిస్తే దానిని చెల్లించి తానే ఉంచుకుంటానని అందులో పేర్కొన్నారు. తర్వాత కొత్త స్పీకర్ తమ్మినేని సీతారాంకు కోడెల మరో లేఖ రాశారు. ఈ లేఖ అందినట్లుగా స్పీకర్ కార్యాలయం సిబ్బంది సంతకం కూడా చేశారు.ఈ లేఖలు పక్కన పడవేసి అసెంబ్లీ ఫర్నిచర్‌ను కోడెల దొంగతనం చేశారంటూ కేసు నమోదు చేశారు. అవమానంతో కుంగిపోయిన కోడెల ఆత్మహత్య చేసుకున్నారు. పల్నాడుపులిగా పేరున్న ఆ సీనియర్ లీడర్ అలా మరణించడం పెద్ద కలకలమే రేపింది. ప్రభుత్వం తనపై ఫర్నిచర్ దొంగతనం మోపడంతోనే ఆయన ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారని కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు ఆరోపించారు ? కోడెల తన క్యాంపు కార్యాలయంలో వాడుకొన్న పాత ఫర్నిచర్ మొత్తం విలువ రూ. 2లక్షలకు మించదని అప్పట్లో అసెంబ్లీ వర్గాలు లెక్కగట్టాయి.కోడెల రాజకీయాల్లోకి రాక ముందే స్థితిమంతులు.. నరసరావుపేటలో సొంత కోట ఉన్న ఆయన మంచి పేరున్న డాక్టర్ .. అంత ఆస్తిపరుడిపై ఫర్నిచర్ దొంగతనం కేసు మోపడం టీడీపీ వర్గాలను కలచివేసింది. ఇప్పుడు సరిగ్గా ఇదే పరిస్థితి జగన్‌కు ఎదురైంది. సీఎంగా ఉన్న సమయంలో ఆయన తన తాడేపల్లి ప్యాలెస్లో ఏర్పాటు చేసుకున్న క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ధనంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ వినియోగించుకున్నారు. పదవి నుంచి దిగిపోయిన తర్వాత ఆయన ఆ ఫర్నిచర్‌ను ప్రభుత్వానికి అప్పగించాలి.అయితే ఆ ఫర్నిచర్ ధర ఎంతో చెబితే చెల్లిస్తామని వైసీపీ ఎమ్మెల్సీ పేరిట ప్రకటన వెలువడింది. దానిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ‘అప్పుడు కోడెలపై ఏం కేసు పెట్టారో ఇప్పుడు జగన్‌పై కూడా అదే కేసు పెట్టాలి’ అని ఆ పార్టీ సీనియర్ నేతలు కూడా డిమాండ్ చేస్తున్నారు. మరి మాజీ సీఎం దానిపై ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

# యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానిదే

### రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

తాడేపల్లిగూడెం,యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. సంస్థలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ యోగా ఎంతో అమూల్యమైనదని, నిత్యం యోగా సాధనతో చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. యోగాతో ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ యోగా ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. కరోనా సమయంలో ఇబ్బందిపడ్డ ఎంతోమందికి యోగా ఒక దివ్య ఔషధంగా పనిచేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయాన్ని కేటాయించి తమ జీవితంలో భాగం చేసుకోవాలని వివరించారు. ఆచార్యులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందితో యోగా శిక్షకులు డాక్టర్ శ్రీనివాస్ , సంధ్యారాణి యోగాసనాలు వేయించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీవి వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ కిరణ్ తీపర్తి, ఆచార్యులు డాక్టర్ వి సందీప్, డాక్టర్ రాముడు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ యువరాజ్, డాక్టర్ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం విజయవాడ కిలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి వెండి పళ్ళెం బహూకరించారు.అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాలను కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు అందజేశారు.

# నాటు సారా ఘటనపై దర్యాప్తు షురూ : కళ్లకురిచి ఆస్పత్రిని సందర్శించిన జస్టిస్ గోకుల్‌దాస్




హైదరాబాద్, జూన్ 21,తమిళనాడు లోని కళ్లకురిచి లో నాటు సారా తాగిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. కల్తీసారా ఘటనలో శుక్రవారం నాటికి మృతి చెందిన వారి సంఖ్య 47కు చేరిందని తమిళనాడు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సంగుమణి తెలిపారు.ఇక ఈ ఘటనపై విచారణకు జస్టిస్ గోకుల్‌దాస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కళ్లకురిచి ఆస్పత్రిని సందర్శించిన జస్టిస్ గోకుల్‌దాస్ బాధితులను పరామర్శించారు. తాను ఇప్పుడే కళ్లకురిచి ఆస్పత్రిని విజిట్ చేసి దర్యాప్తును ప్రారంభించానని చెప్పారు.కొద్దిమంది రోగులతో తాను మాట్లాడానని, విచారణ పూర్తిచేసి నివేదికను ప్రభుత్వానికి అందచేస్తానని తెలిపారు. విచారణ పూర్తిచేసేందుకు ప్రభుత్వం మూడు నెలల సమయం ఇచ్చిందని, తాను గడువులోగా విచారణ చేపట్టి నివేదికను సమర్పిస్తానని జస్టిస్ గోకుల్‌దాస్ వివరించారు.

# వెలుగులోకి వచ్చిన కొత్త దందా

తిరుపతి, జూన్ 21, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త దందా వెలుగు చూసింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల దందాకు తెర తీసింది. వేల సంఖ్యలో ఉద్యోగుల్ని జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో నియామకాలు చేపట్టారు. అయితే వీటిలో భారీగా అక్రమాలు జరిగినట్టు ప్రభుత్వం భావిస్తోంది. ప్రాథమిక విచారణలో పలు ప్రభుత్వ విభాగాల్లో నకిలీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించినట్టు గుర్తించారు.ఏపీలో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో రూ.40వేలకు మించి వేతనాలు అందుకుంటున్న వారిని తొలగించాలని అధికారికంగా ఆదేశించారు2014-19 మధ్య కాలంలో నియమితులైన ఉద్యోగుల్ని లక్ష్యంగా చేసుకుని వారిని విధుల నుంచి తొలగించారు. ఆ తర్వాత కావాల్సిన చోట తమ వారిని నియమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో విధివిధానాలు లేకపోవడంతో ఇలా జరిగింది.ఏపీలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభమయ్యాక ఉద్యోగాల భర్తీలో నియమనిబంధనలకు తిలోదకాలు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అనుసరించాల్సిన విధి విధానాలు ఏవి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో అమలు చేయలేదు. రూల్ ఆఫ రిజర్వేషన్, ప్రతిభ ద్వారా ఎంపికల ఊసే లేదు. కేవలం సిఫార్సులు, పైరవీలు, పైసలతో ఉద్యోగాలను దక్కించుకునే పరిస్థితులు చాలాకాలంగా ఉన్నాయి.వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాల్లో తమ వారిని నియమించుకోడానికి కొత్త మార్గాలను అన్వేషించారు. అప్కాస్ పేరిట కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టారు. అన్ని ప్రభుత్వ విభాగాలు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నియామకాలను కూడా ప్రభుత్వ ఉద్యోగాల తరహాలోనే బహిరంగంగా నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష, ప్రతిభ ద్వారా ఎంపిక చేయాల్సి ఉంటుంది. గత ఐదేళ్లలో ఒకటి రెండు శాఖలు మాత్రమే ఈ తరహాలో ఉద్యోగ నియామకాలు చేపట్టాయి.ఇటీవల ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలవడంతో గత ప్రభుత్వ నియామకాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున అక్రమ నియామకాలు వెలుగు చూస్తున్నాయి. అసలు పనిచేయని వారికి కూడా ఐదేళ్లుగా వేతనాలు చెల్లించినట్టు గుర్తించారు. వైసీపీ తరపున సోషల్ మీడియాలో పనిచేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు కూడా వేర్వేరు విభాగాల నుంచి జీతాలు చెల్లించారు. ఒకే ఇంట్లో భార్యాభర్తలకు కూడా వేర్వేరు ప్రభుత్వ శాఖల నుంచి జీతాలు చెల్లించారు.వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, జిల్లాల్లో వైసీపీ నాయకుల తరపున ప్రచారం నిర్వహించే కార్యకర్తలు, అభిమానుల్ని ప్రభుత్వ ఉద్యోగుల జాబితాల్లో చేర్చేశారు. వీరికి వేలల్లో జీతాలు చెల్లించినట్టు కొత్త ప్రభుత్వం గుర్తించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఇలాంటి వందలాది ఉద్యోగుల్ని గుర్తించారు. వీరిలో చాలామంది ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్, ఏపీడీసీ, ఈ ప్రగతి, ఆర్టీజీఎస్, స్పందన కాల్ సెంటర్లలో వైసీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు కల్పించారు. ఇలా ఒకటో రెండో కాదు వందలాది మంది నకిలీ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు చెల్లించారు. ఈ శాఖలతో సంబంధం లేని వారు, వైసీపీ తరపున సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం చేసిన వారు, వారి కుటుంబ సభ్యులకు ఈ ఖాతాల నుంచి చెల్లింపులు జరిపారు. యూ ట్యూబర్లు, మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఈ జాబితాలలో ఉన్నారు.కొన్ని చోట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల్లో ఉన్న అసలు సిబ్బందికంటే రెట్టింపు సంఖ్యలో వీరు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీ తనం పెంచడానికి ముఖ గుర్తింపు ఆధారిత అటెండెన్స్ అమల్లోకి తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వం వీరందరికి అటెండెన్స్ లేకపోయినా ప్రతినెల టంచనుగా జీతాలు ఇచ్చేసింది. వీరిలో చాలామంది అధికార పార్టీ తరపున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేయడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటమే ధ్యేయంగా పని చేశారు. ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా

ఉన్న వారికి ప్రభుత్వం నుంచి జీతాలను చెల్లించారని భావిస్తున్నారు.ప్రభుత్వ నోటిఫికేషన్ల ద్వారా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసి పరీక్షలు, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికై రోజూ కార్యాలయాలకు వెళ్లి ఉద్యోగాలు చేసిన వాళ్లు కూడా కొత్త ప్రభుత్వం రాకతో బిక్కుబిక్కుమంటున్నారు. ప్రభుత్వాలు మారినపుడల్లా భయంతో గడపాల్సి వస్తోందని చెబుతున్నారు.ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనుమతించిన పోస్టుల కంటే అదనంగా కొత్త వారిని చేర్చుకుని వారికి ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు చెల్లించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. ఈ నకిలీ ఉద్యోగుల దందాకు సూత్రధారులు, పాత్రధారులను కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నారు. వేర్వేరు ఉద్యోగాలు చేస్తున్న వారు, గృహిణులు, ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్న వారికి ఇలా అప్పనంగా ప్రజల సొమ్మును చెల్లించడంపై కొత్త ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఆదర్శ పాఠశాల మరియు కళాశాల యందు ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు.

.యోగా చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రుద్రవరం మండలంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ ఉ జూనియర్ కాలేజ్ నందు యోగ యొక్క విశిష్టత, యోగా వలన లాభాలు ,మానవ జీవనశైలిలో యోగా యొక్క ప్రాధాన్యత, మరియు యోగా వలన ఉపయోగాలను గురించి ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన యోగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యోగాసనాల గురించి పి. డి శ్రీనీవాసులు మంచి తర్ఫీదు ఇచ్చారు. ఈ రోజు ఈ కార్యక్రమము హరి ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ప్రదర్శించారు. వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో యోగ నిత్య కృత్యం కావాలని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయ బృందనీ,నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాలుగొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.

యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు అధ్యక్షతన ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉప ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ యోగా చేయడం వలన మనిషి ఎంతో ఆరోగ్యంతో ఉత్తేజంతో ఉల్లాసముగా ఉంటాడని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## బాధితునికి రూ.5 వేలు ఆర్థిక సహాయం .

శ్రీ ప్రస్థానం న్యూస్ /కోవెలకుంట్ల,21 జూన్ 2024 :- కోవెలకుంట్ల మండలం లోని స్థానిక స్వామి నగర్ కాలానికి చెందిన కిరణ్ దంపతులు స్థానిక ఎంపీడీఓ.కాంపౌండ్ వాలుకు అనుకోని కిరాణా షాపు తో పాటు టీ కోట్టును నడుపుకుంటు కుటుంబాన్ని పోషించు కుంటు జీవనాన్ని సాగించే వారు అయితే నైరుతి పవనాల ప్రభావం వల్ల గత వారం క్రితం కురిసిన వర్షం కారణంగా ఎంపీడీవో ఆఫీస్ కాంపౌండ్ గోడ కూలి షాప్ మీద పడటంతో షాప్ మొత్తం కూలిపోవడం జరిగింది దీనితో ఆ కుటుంబం జీవనోపాధి కోల్పోవడమే కాకుండా మరలా తిరిగి షాపు పునర్మించు కోవడానికి చేతిలో చిల్లగవ్వ కూడా లేకపోవడం వల్ల దిక్కు



తోచని స్థితిలో పడ్డారు.. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన దాతలు మాజీ గ్రంథాలయ అధికారి నర్సింహారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములమ్మ, పెయింటర్ సుబ్బయ్య, సిపిఎం జిల్లా నాయకులు సుధాకర్ ,లు కూలిపోయి శిథిలావస్థలో ఉన్న షాపును పరిశీలించిన పిదప స్పందించి బాదితునికి శుక్రవారం నాడు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు..ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో ఉపాధి చేసుకునే వాళ్లకి ఏదైనా ప్రమాదం గానీ , ప్రకృతి లోపాలు జరిగినప్పుడు ఆదుకోవడానికి అందరి సహకారంతో మా వంతు సహాయసహకారాలు ఎప్పటికి ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్ ,శివ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కంబలూరులో ఏరువాక.

మేళ తాళాలతో ఊరేగింపుగా కాడెద్దుల రాక.
నాగలి పట్టి సేద్యం చేసిన ఎర్రజెండా దళం.
ఊరేగింపుగా కాడెద్దులతో వెళుతున్న సిపిఐ నాయకులు.
నాగలి పట్టి సేద్యం చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- రైతు పండుగ ఏరువాక పౌర్ణమి రోజు పెద్ద కంబలూరు గ్రామంలో ఏరువాక పౌర్ణమి ని అలనాటి రైతులను గుర్తుచేసేలాగా సిపిఐ జిల్లా నాయకులు వందలాదిమంది వ్యవసాయ రైతులు గ్రామస్తుల మధ్య అంగరంగ వైభవంగా ఏరువాక పౌర్ణమి వేడుక జరిగింది. శుక్రవారం జరిగిన ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామ రైతులు ఎద్లను అందంగా అలంకరించి అరడజను కాండ్లతో ఊరేగింపుగా మేళ తాళాల మధ్య వెళ్లి వ్యవసాయ పొలంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు , జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్నలు ములికోల చేత పట్టి నాగలితో దుక్కి దున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రైతు సంఘం సమితి ఆదేశాల మేరకు పెద్ద కంబలూరు లో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పూర్వం వ్యవసాయ రైతులు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో గ్రామాలలో సైతం ఏరువాక పౌర్ణమిని వ్యవసాయ రైతుల పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహించడం జరిగేది అన్నారు . కాలక్రమేన రాను రాను కేంద్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో నేడు రైతులు వ్యవసాయంలో మేలైన దిగుబడులు రాకపోవడం తో అప్పుల ఊబిలో బ్రతుకుతూ వాటిని తీర్చలేక ఎంతోమంది ఆత్మహత్యలకు సిద్ధపడడం జరుగుతుందన్నారు. నాగరికత ఎంత ముందుకెళ్లిన రైతు లేనిదే రాజ్యం లేదు అలాంటి రైతుల పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నాగరికత చెందుతున్న నేటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన యంత్రాల ను 50 శాతం రాయితీని కల్పించి ఆదుకోవాలని అన్నారు. అప్పుడే ఏరువాక పౌర్ణమి పండుగ రైతు పండుగగా మారుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము భాస్కర్ , రైతు సంఘం మండల కార్యదర్శి బాల నరసింహుడు ,నందికొట్కూరు



రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ,బనగానపల్లె కార్యదర్శి సుబ్బారెడ్డి ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడు, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బాల నరసింహుడు, సుబ్బరాయుడు ,కృష్ణ ,రామచంద్రుడు, నారాయణ , వెంకటపతి పలువురు రైతులు, మహిళలు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక ఒత్తిడులకు దూరం కండి

జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు



శ్రీ ప్రస్థానం - నంద్యాల, జూన్ 21:- ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి సమతుల్యమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు వెల్లడించారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నంద్యాల ఆయుష్ విభాగం వారు పద్మావతి నగర్ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన యోగ శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండ యోగ చేయడం వలన శారీరక, మానసిక సామర్థ్యం పెరగడంతో పాటు మనసు, శరీరము సమతుల్యమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. మనస్సు, శరీరముల మధ్య సంయమనం కలుగ చేయడమే యోగ ముఖ్య లక్ష్యమన్నారు. అలాగే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల నుండి బయటపడటానికి ఆస్కారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆధునిక జీవన శైలిలో భాగంగా ప్రతి ఒక్కరు కూర్చొని చేసే పనులు అధికంగా ఉండటం వల్ల నడుము నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా రావడం జరుగుతుందన్నారు. నిరంతరం యోగ చేయడం వలన అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబము యోగ చేయడం అలవాటు చేసుకుని శారీరక, మానసిక ఒత్తిడుల నుంచి దూరం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ యోగా కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ యశోదర, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి రాజు ఆయుష్ శాఖ సిబ్బంది, సూక్లియస్ కాలేజీ విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "యోగా" తో సంపూర్ణమైన ఆరోగ్యం..

జడ్పీ. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు.



దొర్నిపాడు, జూన్: 21, శ్రీ ప్రస్థానం న్యూస్ :- ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని జడ్పీ. హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల తరగతి గదిలో ఏర్పాటు చేసిన ఎల్.ఈ.డి టి. వి. ద్వారా ప్రచురించే యోగా కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థుల తో పాటు బోధనా సిబ్బంది కూడా వీక్షించారు.. అనతరం విద్యార్థులు మరియు ఉపాద్యాయులు యోగా చేశారు.. ఈ సంధర్భంగా హెచ్. ఎమ్.మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించే శక్తిని అందిస్తుంది అలాగే కదలిక శ్వాస, మరియు ద్యాన్యం మెరుగైన భంగిమ బలం, సమతుల్య వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ. కూడా. రోజు క్రమం తప్పకుండా యోగా చేసేలాజూ అలవాటు చేసుకోవడం సత్ఫలితా లను పొందవచ్చునని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో బొదనా సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు 2024 ను సజావుగా నిర్వహించడంలో సహకరించిన బిఎల్వో స్థాయి నుండి అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బందికి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు కృతజ్ఞతలు

తిరుపతి, జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు 2024 ను సజావుగా నిర్వహించడంలో సహకరించిన బిఎల్వో స్థాయి నుండి అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బందికి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు అంకిత భావంతో సేవలు అందించాలని, ఇది మనకు దేవుడు ఇచ్చిన సదవకాశం అని జిల్లా నుండి కమిషనర్ అండ్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ మరియు ఎఫ్ఎసి ఎండీ, ఏపీఎండిసి గా బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గనుల శాఖకు బదిలీపై వెళ్తున్న ప్రవీణ్ కుమార్ కి ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన విధి విధానాలు అవలంబించామనేది డాక్యుమెంటేషన్ చేయడం రాబోయే ఎన్నికల నిర్వహణకు దిక్సూచిగా ఉపయోగ పడుతుందనీ తెలిపారు. తాను కలెక్టర్ గా మూడు సార్లు పనిచేసి తిరుపతి జిల్లాలో ఈసిఐ


### బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

ఆదేశాల నేపథ్యంలో తిరుపతి జిల్లాలో నాలుగవ సారి కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి సుమారు మూడు నెలల సమయంలో సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహణ ఒక ఛాలెంజ్ గా తీసుకుని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సజావుగా చేపట్టడం జరిగిందనీ తెలిపారు. విపత్తు, ఎన్నికలు ఎప్పుడూ పూర్తి అంకిత భావంతో పనిచేయాల్సి ఉంటుందని, యుద్ధ ప్రాతిపదికన పనిచేయాల్సి ఉంటుందని, అందులో ఎలాంటి మినహాయింపు ఉండదని తెలిపారు. ఎన్నికల సక్రమ నిర్వహణలో బిఎల్వో స్థాయి నుండి ఇతర ఎన్నికల సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారి వరకు అందరూ బాధ్యతగా తమ ఎన్నికల విధులను నిర్వర్తించడం ద్వారా దేశ స్థాయిలోనే సెన్సిటివ్ జిల్లాగా గుర్తించిన తిరుపతి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## క్రిష్టి పాడు గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లు...

ఫిర్యాదు చేసిన పట్యించు కోని విద్యుత్ శాఖ అధికారులు

భయాందోళన లో గ్రామస్తులు..



దొర్నిపాడు,జూన్:21, శ్రీ ప్రస్థానం న్యూస్ :- మండలం పరదిలోని క్రిష్టి పాడు గ్రామంలో గల పలు ఓ.సి.కాలనీల్లో ఇళ్ళ మధ్యన ఉన్న సి సీ. రోడ్ల పై ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకుఒరగక పోయినప్పటికిని విద్యుత్ తీగలు మాత్రం క్రిందకు వేలాడుతూ మనషులు చేతులెత్తితే తా కూకేలా ఉండటం తో పాటుగా నివాసం భవనాలను తాకేలా ఉ ండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు..ఈ రోడ్ల పై నిత్యం వాహనాల. రాక పోకలు కొనసాగించడం తో పాటుగా ప్రజలు,బడులకు వెళ్ళే చిన్నారులు సైతం కాలి నడకన తిరుగుతూ రద్దిగా ఉంటుందని.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈదుర గాలులు వీచే సమయాల్లో విద్యుత్ వైర్లు ఒకదానితో మరొకటి టచ్ అయ్యి షాట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి తీగలు తెగి పోయే ప్రమాదంలేక పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు... నెలసరి బిల్లులు చెల్లించడం ఒక రోజు ఆలస్యమైతే చాలు నిర్దాక్షణముగా కనెక్షన్ తొలగిస్తారు.. కానీ బకాయిల వసూల పై చూపించే శ్రద్ధ.. విద్యుత్ అదికారుల తప్పిదాలు మాత్రం ఏళ్ళ తరబడి ఉన్నా పట్టించు కోరని స్థానికులు ఆరోపిస్తున్నారు.. విద్యుత్ సమస్యల పై వివిధ కారణాలతో ప్రతి రోజూ గ్రామాల్లో తిరుగుతున్నప్పటికి తీగలను సరి చేయాలన్న ఆలోచన విద్యుత్ శాఖ సిబ్బంది కి రాక పోవడం నిజంగా చాలా విడ్డూరంగా ఉందని ముక్కున వేలేసుకుంటున్నారు స్థానిక ప్రజలు..క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలతో పొంచి ఉన్నా ప్రమాదం నుంచి ప్రజల ఉపశమనం పొందేలా విద్యుత్ శాఖ అదికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనీ ప్రజలూ కోరుతున్నారు..

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం



.శ్రీ ప్రస్థానం న్యూస్ ,కోవెలకుంట్ల 21 జూన్ 2024 :- అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ స్కూల్ ఉ జూనియర్ కాలేజ్ నందు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు కోవెలకుంట్ల పట్టణం లోని ప్రముఖుల తో పాటు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగస్తులు యోగ కారక్రమాలలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు రాజయ్య ఆధ్వరంలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమానికి ఉప సర్పంచ్ జీ సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ యొక్క విశిష్టత, యోగా వలన లాభాలు ,మానవ జీవితంలో యోగా యొక్క ప్రాధాన్యత, గురించి వివరించి చెప్పడం జరిగింది .ఎంఈఓలు వెంకటరామిరెడ్డి మరియు వెంకటసుబ్బయ్య లు పలు యోగాసనములు గురించి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ,సచివాలయ సిబ్బంది,ఈవో ఆర్ డి రాధిక,ఈ ఓ గోపినాథ్ , వి ఆర్ ఓ రాజ్య లక్ష్మి పాల్గొన్నారు .

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి....

ఎంఈఓ విమల వసుంధర దేవి ఉ మేరీ సునీత

శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇంచార్జి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలంలోని అన్ని పాఠశాలల్లో ర్యాలీ నిర్వహించడం



జరిగింది. గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన ర్యాలీలో ఎంఈఓ మేరీ సునీత పాల్గొన్నారు, అలాగే గడివేముల స్పెషల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు జరిగిన ర్యాలీలో ఎంఈఓ విమల వసుంధర దేవి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్ననీదున, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తెలిపారు, కార్యక్రమంలో ఎంఈఓ విమల వసుంధర దేవి, ఎంఈఓ మేరీ సునీత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీస్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757